## ఉచిత వైద్య శిబిరం

**ఓల్డ్ బోయిన్‌పల్లి:** డివిజన్‌లోని హస్మత్‌పేట్ యూపీహెచ్‌సీలో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు చక్రధర్, శ్వేత, నాయకులు జంగయ్య, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, యాదగిరి, శ్యామ్ మోహన్, అశోక్‌పాల్గొన్నారు.

## పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

**మూసాపేట:** మూసాపేటలోని కిడ్డీ మౌంట్ లిటేరా పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... అంటూ కోలాటాలు ఆడుతూ భక్తి పాటలు పాడుతూ సందడి చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రావణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 22 కిలోల గంజాయి సీజ్

**మూసాపేట:** గంజాయి తరలిస్తున్న వ్యక్తిని కూకట్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేసి 22 కిలోల గంజాయిని సీజ్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. శివనగర్, హన్మకొండ వరంగల్‌కు చెందిన తోకల కుమార స్వామి (50) కూరగాయల మార్కెట్ కూలీగా పని చేస్తున్నాడు. ఒరిస్సా నుంచి 22 కిలోల 725 గ్రాముల గంజాయిని తీసుకువచ్చి మహారాష్ట్ర సత్తార్‌లో విక్రయించేందుకు వెళ్తున్నాడు. కూకట్‌పల్లి వై జంక్షన్‌వద్ద బస్సు మారుతుండగా సమాచారంతో పోలీసుల దాడి చేశారు. గంజాయిని, 5,640 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రెండు తలల పామును విక్రయిస్తుండగా స్వాధీనం

**మూసాపేట:** రెండు తలల పామును తీసుకువచ్చి ఎక్కువ ధరకు విక్రస్తుండగా పోలీసులు దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం... ఏపీ రాష్ట్రం చిత్తూరుకు చెందిన కె. చంద్ర శేఖర్ (36), తమిళనాడు కృష్ణ గిరికి చెందిన పి . భాస్కర్ (31) కూకట్‌పపల్లికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే రవి వద్ద డ్రైవర్లుగా పని చేస్తున్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో రెండు తలల పామును కొనుగోలు చేసి కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీలో ఎక్కువ ధరకు విక్రయించేందుకు ప్రయత్నించారు. సమాచారంతో పోలీసులు దాడి చేసి పామును, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. రవి పరారీలో ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# బతుకమ్మ ఏర్పాట్లు పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- అధికారులతో కలిసి పనుల పరిశీలన



హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

**కూకట్‌పల్లి:** భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే పూలతో బతుకమ్మను చేసి గౌరమ్మను పూజించే సంప్రదాయం వందల సంవత్సరాలుగా కొనసాగుతోందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లిలోని హనుమాన్ దేవాలయం, ఐడీఎల్ రంగధాముని చెరువు దగ్గర బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కూకట్‌పల్లిలో అమావాస్య ముందు రోజు నుంచే బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. ఐడీఎల్ చెరువు, బోయిని చెరువు ప్రాంతాల్లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, పండుగ రోజున విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. కోనేరులో మంచినీటిని నింపాలని, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, సంతోష్, ప్రభాకర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ బోర్డు ద్వారానే పథకాలు అందించాలి

**కూకట్‌పల్లి:** కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలంటే జీవో నెంబర్ 12న సవరించి వెల్ఫేర్ బోర్డు ద్వారానే అందించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) కూకట్‌పల్లి మండల కమిటీ శుక్రవారం డిమాండ్ చేసింది. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు ప్రైవేట్ కంపెనీలకు అప్పగించకుండా ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతూ కూకట్‌పల్లి భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు బోరెల్లి రాములు మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పోరాడి సాధించుకున్నామన్నారు. కార్యక్రమంలో మల్లేష్, పరమేష్, వెంకటేశ్వర్లు, శంకర్, స్వామి, లక్ష్మీనారాయణ, పర్వతాలు, మల్లేష్, సైదులు, రమేష్, రామారావు, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

**మోతీనగర్:** మహిళలు ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కార్పొరేటర్ సబిహాబేగం అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ యూపీహెచ్‌సీ సెంటర్‌లో శుక్రవారం మహిళా ఆరోగ్య శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, బొల్లి శ్రీనివాసరావు, కల్యాణ్‌నాయక్, మధుచారి, బ్రహ్మ, బద్రి నాయక్, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనుల్లో వేగం పెంచాలి

పీఏసీ చైర్మన్ గాంధీ



పనులు పరిశీలిస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ

**ఆల్విన్‌కాలనీ:** రోడ్డు విస్తరణ పనుల్లో వేగం పెంచాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఉషా ముళ్లపూడి కమాన్ నుంచి గాజులరామారం వరకు చేపడుతున్న ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను డీసీ గంగాధర్, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. అదే విధంగా ఎల్లమ్మబండ రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాలను స్థాన భ్రంశం చర్యలను వెంటనే చేపట్టాలని, రోడ్డు డివైడర్ మధ్యలో సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఈఈ గోవర్ధన్, ఏఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూలో వర్క్‌షాప్

**బాలానగర్:** జేఎన్‌టీయూహెచ్‌లో జరిగే పరిశోధన సమీక్ష సమావేశాలకు హాజరయ్యే రీసెర్చ్ స్కాలర్ల ప్రయోజనం కోసం డైరెక్టరేట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, జేఎన్‌టీయూహెచ్ 'టర్నిటిన్ యాంటీ-ప్లాజియరిజం సాఫ్ట్‌వేర్ యొక్క అధునాతన లక్షణాలు' అనే అంశంపై వర్క్‌షాపు నిర్వహించారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రీసెర్చ్ స్కాలర్లను ఉద్దేశించి మాట్లాడారు. నాణ్యమైన పరిశోధనను నిర్ధారించడానికి ఆర్ అండ్ డి డైరెక్టర్‌గా తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. అక్కడ తాను యాంటీ ప్లాజియరిజం సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించే పద్ధతిని స్వీకరించానని తెలిపారు. డిజిటల్ టెక్నాలజీలలో పురోగతి, పరిశోధన, ఆవిష్కరణలకు అవకాశాలను అందించగల సామర్థ్యాన్ని కలిగి ఉందని, అయితే విద్యా పరమైన దుష్ప్రవర్తన, కాపీరైట్‌పరంగా కూడా సవాళ్లను ఎదుర్కొంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నోయిడాలోని టర్నిటిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ దక్షిణాసియా ప్రాంతీయ డైరెక్టర్ చైతాలి మోయిత్రా, పరిశోధన, అభివృద్ధి డైరెక్టర్ డా. చెన్నకేశవ రెడ్డి, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎ. ఉమా తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్



**ఆల్విన్‌కాలనీ:** ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పర్వ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం బీజేపీ కూకట్‌పల్లి డివిజన్ పార్టు 1 అధ్యక్షులు బాలు యాదవ్ ఆధ్వర్యంలో ప్రగతినగర్ బస్తీ దవాఖానా వద్ద స్వచ్ఛ భారత్ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ మాట్లాడారు. బీజేపీ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్, భూపాల్‌రెడ్డి, మురళీ కృష్ణ, కవిత, రజినీగౌడ్, సంధ్య, అరుణ, రవియాదవ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## బతుకమ్మకు వైభవంగా ఏర్పాట్లు

**ఆల్విన్‌కాలనీ:** వైభవంగా బతుకమ్మ, దసరా వేడుకలను నిర్వహించనున్నట్లు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని మహిళా నాయకురాళ్లతో శుక్రవారం ఆల్విన్‌కాలనీ ఫేజ్2లోని ఎంఎల్ఎన్ గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించారు.

# మహిళలను కోటీశ్వరులుగా చేయటమే సీఎం లక్ష్యం

మంత్రి సీతక్క



మహిళా ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క, పీఏసీ చైర్మన్ గాంధీ

**ఆల్విన్‌కాలనీ:** కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని దుర్గాబాయ్ మహిళా శిశు వికాస కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో లైట్ హౌస్ కమ్యూనిటీస్ ఫౌండేషన్, తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థల భాగస్వామ్యంతో చేపట్టిన మహిళా ట్రెనింగ్ సెంటర్‌ను పీఏసీ చైర్మన్ గాంధీ, మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ శోభారాణి, మహిళా సంక్షేమ శాఖ సెక్రటరీ సీతారామచంద్రన్, కార్పొరేషన్ ఎండీ చంద్రకాంత్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ట్రైనింగ్ సెంటర్‌లో గృహిణుల కోసం కంప్యూటర్ కోర్సులు, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, స్పోకెన్ ఇంగ్లిష్, కుట్టుమిషన్, ఉపాధి కల్పన తరగతులు వంటి పలు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు ఆత్మ విశ్వాసం పెంపొందించేలా మోటార్ డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం మొదలు పెట్టడం శుభ పరిణామమన్నారు.

# సామాజిక సేవలో భాగస్వాములవ్వాలి



కళాశాలలో మొక్క నాటుతున్న విద్యా కమిషన్ మెంబర్ ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు తదితరులు

**మూసాపేట:** కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సేవా పథకం దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ విద్యా కమిషన్ మెంబర్ ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వరరావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు విధిగా సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొనాలని, దేశ భవిష్యత్ యువతపైనే ఆధారపడి ఉందని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందన్నారు. త్వరలో ప్రభుత్వ కళాశాలకు అన్ని రకాల సదుపాయాలు కల్పించడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం కళాశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. చందన, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కరుణాకర్, జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ నాగుల వేణు, డాక్టర్ పద్మ, డాక్టర్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ సాయి కొండలు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థినిగా అవార్డు అందుకున్న దేదీప్య

**కూకట్‌పల్లి:** భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉత్తమ విద్యార్థికి పురస్కారం అందజేస్తారు. ఈ సంవత్సరం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని దీనబంధులనీలోని కాకతీయ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థిని డి. దేదీప్యను ఉత్తమ విద్యార్థినిగా నిర్ణయించి శుక్రవారం అవార్డు అందజేశారు. విద్యార్థిని దేదీప్య ఎంతో శ్రద్ధతో చదివి ఉత్తమ విద్యార్థినిగా ఎంపిక కావటం పట్ల స్కూల్ డైరెక్టర్ తిరుపతిరావు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌లు కేఎస్ఎన్ మూర్తి, పరమేశ్వరి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, మేరీ, ఆనంద్, మద్దిలేటి సింధూర్ ప్రభానంద్, ఆఫీస్ సిబ్బంది, కవిత, దుర్గ భవాని, జ్యోతి పాల్గొన్నారు.



మూసాపేట, యాదవబస్తీలోని పంచశీల స్కూల్‌లో శుక్రవారం దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు అమ్మవార్ల వేషధారణలో ఆకట్టుకున్నారు.

– మూసాపేట